
Dr.G.Rajesh
CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 82 ఎడిటర్ : జి.రాజేష్ గురువారం 18 జూన్ 2026 పేజీలు : 6 వెల రూ. 4.00

## డీఎస్సీపై దమ్ముంటే చర్చకు రావాలి



- డీఎస్సీపై అనుమానాలుంటే సమాధానం చెప్పేందుకు ఇక్కడే సిద్ధంగా ఉన్నా
- ఆరోపణలు కాదు..ఆధారాలు చూపాలి
- జగన్‌కు మంత్రి లోకేశ్ సవాల్

2లో

## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

- రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



2లో

## సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

బెంగాల్, బీహార్‌లే ఇందుకు నిదర్శనం మీడియాతో మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్య



2లో

# ఎల్‌నినో సమస్యను అధిగమించేలా

# పంటల సాగు విధానం



ప్రకృతి సేద్యాన్ని మరింత విస్తరించేలా కార్యాచరణ

డిమాండ్ ఉన్న పప్పు దినుసుల సాగుకు ప్రణాళికలు

ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి,**ఐఎన్‌బిటైమ్స్**

ఎల్‌నినో కారణంగా ప్రత్యేక వాతావరణ పరిస్థితుల నెలకొన్న నేపథ్యంలో రాష్ట్రం లో పంటల సాగు విధానంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంటల మార్పిడికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం సూ చించారు. సచివాలయంలో వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా రంగాలపై సీఎం సమీక్ష నిర్వ హించారు. గత ఏడాది అనుభ వాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, వాణిజ్య, ఉద్యాన పంటల సాగుపై రైతు లకు సూచనలు ఇవ్వాలని సీఎం నిర్దేశిం చారు. రాష్ట్రంలోని రైతులు పెద్దఎత్తున ప్రకృతి సేద్యం వైపు మళ్లేలా చర్యలు చేప ట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అధికా రులకు సూచించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో సర్టిఫికేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారని ఈ విషయాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. రైతులను చైతన్య పరిచే కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొంటానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శాస్త్రీయ విధానంలో పంటలు సాగును తెలియచేయాల్సి ఉందని స్పష్టం చేశారు. మిర్చి, పొగాకు, తోతాపురి మామిడి ఉత్పత్తులకు సంబంధించిన అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

మిగతా 2లో



2లో

### అభివృద్ధితో పాటు

# సంక్షేమానికి ప్రాధాన్యం

- మార్కాపురాన్ని హార్టీకల్చర్ హబ్ గా అభివృద్ధి చేస్తాం
- రెండేళ్లలో ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తున్నాం
- రాష్ట్ర అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు సంక్షేమం
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

### ఇంటింటికి యోగా థీమ్ తో

## యోగాడే కార్యక్రమం

-ప్రజారోగ్యం కోసం సంజీవనితో యోగా అనుసంధానం

-యోగాంధ్రపై సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు



వివరాలు 2లో

## నిడమర్రు రైల్వే ఓవర్ బ్రిడ్జికి శంకుస్థాపన

పెమ్మసానితో కలసి పూజ చేసిన లోకేశ్

రూ.142 కోట్ల వ్యయంతో ఆర్వోబీ నిర్మాణం



2లో

## 43 మంది వైద్యుల డిస్మిస్



- మరో 34 మంది రాజీనామాల సమర్పణ
- విధులకు దూరంగా ఉన్న వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదు
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

వివరాలు 2లో

### ఏపీ పర్యాటక రంగానికి

## కొత్త రూపు

- 12 జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్
- పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యం
- ఏడాది పాటు పనితీరుపై సమీక్ష

2లో



# వరంగల్ పర్యటనలో పవన్ కళ్యాణ్

- అభిమాని చిన్నారి నిరంజన్‌కు పరామర్శ
- వైద్యం కోసం లక్ష రూపాయాల ఆర్థికసాయం
- భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు



వరంగల్ **ఐఎన్‌బిటైమ్స్**

:ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్ (17)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించారు. బుధవారం హనుమకొండ, హనుమాన్ నగర్‌లోని బాలుడి ఇంటికి వెళ్లారు. బాలుడితో కొద్దిసేపు ముచ్చటించారు. నిరంజన్ కుటుంబానికి పవన్ భరోసా ఇచ్చారు. నిరంజన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష ఆర్థిక సాయం అందించారు. చిన్ననాటి నుంచి మీరంటే ప్రాణం అని చెప్పిన నిరంజన్ మాటలకు పవన్ చలించి పోయారు. నిరంజన్‌ను హత్తుకుని ముద్దాడారు. తను ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ పాటలకు వేసిన డాన్స్‌ల వీడియోలను నిరంజన్.. పవన్‌కు చూపించారు. తిరుమల నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు అందించారు

మిగతా 2లో

# కీసరలో సిఐటియు ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల జూన్ 17:
సిఐటియు కంచికచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో, నందిగామ చీ=వీ హాస్పిటల్ సహకారంతో కీసర గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.

ఈ శిబిరానికి కంచికచర్ల మండలంలోని కీసర, గండేపల్లి,పెండ్యాల, వేములపల్లి గ్రామాల నుంచి 100కు పైగా కార్మికులు, రైతులు,మహిళలు,వృద్ధులు హాజరై ఉచిత వైద్య సేవలు పొందారు.ద్రీ, షుగర్ పరీక్షలు,సాధారణ వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్. శ్రీనివాస్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. కళ్యాణ్ మాట్లాడుతూ

ఈరోజు కీసరలో జరిగిన మెడికల్ క్యాంప్ ఒక రోజు సేవా కార్యక్రమం మాత్రమే కాదు. కార్మికుల బతుకుల మీద మాకున్న బాధ్యతకు గుర్తు.సిఐటియు సమస్యలపై పోరాటాలతో పాటు సేవా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు దాంట్లో బాగానే ఈరోజు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు

కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజల శ్రమ ఫలితంగానే సమాజ అభివృద్ధి చెందుతుందని అన్నారు ఆరోగ్యవంతమైన సమాజం కావాలని పేర్కొన్నారు. విద్య వైద్యం కాస్ట్లీ అవ్వడంతో ప్రజలుఆర్థిక ఇబ్బందులతో సరైన



వైద్యం చేయించుకోలేకపోతున్నారని తెలిపారు. ద్రీ, షుగర్ టెస్ట్ చేయించుకోవాలన్నా డబ్బు ఖర్చు. జబ్బు తీవ్రమైనప్పుడు తప్ప కార్మికుడు ఆస్పత్రి మొఖం చూడడం లేదు.ప్రజలు ఎంత ఆరోగ్యంగా ఉంటే దేశం ఆరోగ్యం గా ఉంటుందన్నారు.కట్టే ప్రతి భవనానికి, దున్నే ప్రతి పొలానికి కార్మికుడి చెమట చుక్క ఉంది. ఆ చెమట చుక్కను గౌరవించడం అంటే అతని ఆరోగ్యాన్ని కాపాడటమే.ఈరోజు శిబిరాన్ని విజయవంతం చేసిన కీసర, గండేపల్లి, పెండ్యాల, వేములపల్లి గ్రామ ప్రజలకు, కార్మికులకు, సహకరించిన చీ=వీ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బందికి సిఐటియు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండల నాయకులు జి.గోపినాయక్,రోజ్ మేరీ, అనురాధ, కళ్యాణి, లాల్ సలాం, అనీఫ్, నాగులు, షేక్ హసేన్, ప్రజా నాట్య మండలి నాయకులు జంగా దామోదర్, ఎస్ఎఫ్ఐ నందిగామ మండల కార్యదర్శి షేక్ కాజు,ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో ఆదర్శ బ్లాకుగా ఆకాక్షింత బ్లాకు

- ఇప్పటికే 27 ప్రగతి సూచికల్లో 100 శాతం ప్రగతి
- మిగిలిన సూచికల్లోనూ సత్వర అభివృద్ధికి చర్యలులి
- పెనుగంచిప్రోలు బ్లాకులో పర్యటించిన కేంద్ర ప్రభారీ
- అధికారి నేలపట్ల అశోక్‌బాబు

ఐ ఎన్ బి టైమ్స్ జూన్ 17:
ఎన్‌టీఆర్ జిల్లాలో ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద ఉన్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం ఆకాంక్షిత బ్లాకులను ఆదర్శ బ్లాకులుగా తీర్చదిద్దేందుకు సమష్టిగా కృషిచేయడం జరుగుతోందని.. పెనుగంచిప్రోలులో సంతృప్తి స్థాయికి తీసుకెళ్లాల్సిన 38 సూచికల్లో ఇప్పటికే 27 సూచికల్లో 100 శాతం పురోగతి సాధించినట్లు కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు తెలిపారు. వీలైనంత త్వరగా మిగిలిన 11 సూచికల్లోనూ లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషిచేస్తున్నట్లు వెల్లడించారు.నేషనల్ వాటర్ మిషన్ డైరెక్టర్, కేంద్ర ప్రభారీ అధికారి అశోక్‌బాబు బుధవారం పెనుగంచిప్రోలు మండలంలో పర్యటించారు. పెనుగంచిప్రోలులో జెడ్‌పీ బాలికల ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాల స్థితిగతులను పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి.. సుస్థిర అభివృద్ధికి అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. జల జీవన్ మిషన్ పనులను కూడా పరిశీలించి పనుల పూర్తికి దిశానిర్దేశం చేశారు. గుమ్మడిదుర్రు గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించారు. లింగగూడెం గ్రామంలోని పీఎంఏజీవై (గ్రామీణం) ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. తోటచెర్ల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్నిపరిశీలించారు. శనగపాడులోని జీకేపీకే ఇన్నొవేటివ్ హబ్‌ను సందర్శించి.. ఆధునిక సాంకేతికత ద్వారా రైతులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుక ున్నారు.క్షేత్రస్థాయి పర్యటన అనంతరం అశోక్‌బాబు ఎంపీడీవో కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, మానవాభివృద్ధి సూచికల్లో ప్రగతి సాధించేలా గౌరవ ప్రధాని దార్శనికతకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా 500కు పైగా బ్లాక్‌లను కేంద్రం ఆకాంక్షిత బ్లాకులుగా ప్రకటించిందని.

. ఇందులో రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో 15 బ్లాకులు ఉన్నాయన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు బ్లాక్‌లు/మండలాలు ఉన్నాయన్నారు. మిగిలిన మండలాలతో సమానంగా ప్రగతి సాధించేలా ప్రత్యేక దృష్టిపెట్టి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం జరుగుతోందన్నారు. పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత, భూగర్భ జలాల పెంపు, జలజీవన్ మిషన్ అమలు, వైద్యారోగ్యం-పోషణకు సంబంధించి కొన్ని సూచికల్లో కూడా పూర్తిస్థాయి ప్రగతి సాధనకు కృషిచేయడం జరుగుతుందన్నారు. ఈ సూచికల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ.. మెరుగైన ప్రణాళికలను అమలుచేస్తూ ముందుకెళ్తున్నామని, ఈ దిశగా అడుగులు వేస్తూ ఏవైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే గుర్తించి సత్వరం పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ వారి సారథ్యంలో బ్లాకు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి అన్ని సూచికల్లో ప్రగతి దిశగా తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. తన మొదటి పర్యటన నాటికి రెండో పర్యటన నాటికి పోల్చితే చాలా అంశాల్లో ప్రగతి కనిపించిందని.. మిగిలిన అంశాల్లోనూ అభివృద్ధి చర్యలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులతోనూ







సమన్వయం సమావేశం నిర్వహించామని అశోక్‌బాబు వెల్లడించారు.కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎంపీడీవో జి.శ్రీను, ఏబీపీ కోఆర్డినేటర్ జి.మోహన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎంపీడీవో జి.శ్రీను, జి.కొండూరు ఎంపీడీవో రామకృష్ణ నాయక్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ బాలశంకరరావు, డీవైఎస్‌వో ప్రసాద్, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్లు మోహన్ సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలి

## 21 యోగా దినోత్సవానికి పటిష్టంగా ఏర్పాట్లు చేయాలి అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు సూచన

అమరావతి,జూన్17: అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా జరిగే యోగా దినోత్సవ కార్యక్రమాలను సమన్వయంతో, ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 'యోగాంధ్ర-2026' ఏర్పాట్లపై బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యోగా దినోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. యోగా దినోత్సవాన్ని కేవలం కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు సూచించారు. శాఖల మధ్య సమన్వయం మరింత బలంగా ఉండాలని, అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి



చేయాలని ఆదేశించారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఘనంగా నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయి ప్రధాన ఈవెంట్‌గా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో యోగా ద్వారా ఆరోగ్యకర జీవనశైలిపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. అలాగే యోగా ద్వారా ఆరోగ్యకర జీవనశైలి ప్రాముఖ్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆయుష్ శాఖ అధికారులు, అలాగే ప్రకృతి వైద్యం, యోగా సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు పాల్గొన్నారు. వారు యోగా కార్యక్రమాల అమలు, ప్రజల భాగస్వామ్యం పెంపుపై ఈ సమావేశంలో చర్చించారు.

# గండేపల్లిలో ఘనంగా సి.ఎస్.ఐ సువార్త మహాసభలు, 8 వ చర్చి ప్రతిష్ఠ మహోత్సవం



ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల జూన్ 17:
కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలోని దక్షిణ ఇండియా సంఘం ప.రి తోమ దేవాలయం 8వ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం పురస్కరించుకుని సి.ఎస్.ఐ సువార్త మహాసభలు మూడు రోజులపాటు ఘనంగా జరిగాయి. జూన్ 15,16,17 బుధవారం వరకు ప్రతిరోజూ సాయంత్రం 6:30 గంటలకు కల్లురు ముత్యాల వెంకటరెడ్డి స్థలములో జమ్మవరం రోడ్డు, గండేపల్లిలో ఈ సభలు నిర్వహించారు.

ఈ మహాసభల్లో రెవ. ఆరోగ్యం రాజు , రెవ. శ్రీశైలము , రెవ. సుధాకర్ దైవ వాక్య సందేశాలు అందించారు. "మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము" అనే మూల వాక్యంతో భక్తులను ఆధ్యాత్మికంగా బలపరిచారు. దేవుడు ప్రేమామయుడు కరుణామయుడు జగత్తులో ఉన్నటువంటి వారందరూ క్రీస్తును నమ్మి పరలోక రాజ్యం చేరాలని ప్రబోధించారు.

అనంతరం సన్మానం, సభలకు ప్రతిష్ఠ మహోత్సవానికి వచ్చినటువంటి భక్తులకు అన్నదానం (ప్రేమ విందు చేశారు.మహో త్సవంలో భాగంగా సంఘ పెద్దలను, సేవకులను ఘనంగా సన్మానించారు. చర్చిలో జరిగిన సన్మాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. సభాధ్యక్షులు రెవ కస్తాల అశోక్ కుమార్ , డీనరీ చైర్మన్, సిఎస్ఐ సంఘ కాపరి రెవ కొండ స్టాలిన్, ఆధ్వర్యంలో సంఘ పెద్దలు, సంఘస్తులు, స్త్రీల మైత్రి, యూత్ ఒ సండే స్కూల్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# నగర పరిశుభ్రత ప్రతి పౌరుని బాధ్యత

**: జోనల్ కమిషనర్: మాయాక్సింగ్**



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 17తెలంగాణ ప్రభుత్వం జ.వీ.జఆధ్వర్యంలో నగరాన్ని పరిశు భ్రంగా, చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం.టి హిల్స్ కాలనీలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి, ఏ.ఈ., డి.ఈ., శానిటేషన్ విభాగం అధికారులతో కలసి పాల్గొన్న హైదర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు .ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ నగర పరిశు భ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం , జ.వీ.జ నగరాన్ని చెత్త రహితంగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు

చేపడుతున్నాయని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు,కాలనీవాసులు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, జీహెచ్ఎంసీ సిబ్బంది సూచించిన విధంగా తడి, పొడి చెత్తను వేరు చేసి అందించాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు,అలాగే కాలనీలో పారిశుధ్య సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతూ, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.

# బేగంపేట్ డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే

## మాధవరం కృష్ణారావు



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 17బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట్ డివిజన్లోని పర్యటించారు... ముందుగా బేగంపేట స్మశాన వాటిక పరిశీలించి అధికారులపై అసహనం వ్యక్తం చేశారు ..ప్రజలకు ఉపయోగపడే గ్రేవీ యార్డులో కూడా అసాంఘిక కార్యక్రమాలు జరగడం సిగ్గుచేటని.. ఆనాడు ఎంతో పోరాడి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ స్మశాన వాటికను సుందరంగా తీర్చిదిద్దామని ..నేడు కనీసం మొక్కలకు నీరు పోసేవారు కూడా కరువయ్యారు అని.. అంతేకాకుండా అసాంఘిక కార్యక్రమాలు జరగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరుచుకుని ఇక్కడ మౌలిక సదుపాయాలు మరియు శాంతి భద్రతలు పై దృష్టి సారించకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు.. అనంతరం ప్రకాష్ నగర్ రాజదీజ కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో పాల్గొని అసోసియేషన్ సభ్యులు అందించిన సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ బేగంపేట్ డివిజన్ ను తీసుకువెళ్లి మల్కాజ్గిరి లో కలపడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. దీనిని న్యాయపరంగా ఎదుర్కొని ప్రజలకు సౌకర్యవంతంగా అందుబాటులో తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటానని అన్నారు... అలాగే ఎస్. ఐ. ఆర్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు అడిగినట్టు తగిన గుర్తింపు కార్డులు చూపించి ఓటు హక్కును కాపాడుకునే విధంగా చూసుకోవాలని తెలిపారు... అలాగే ఎవరైనా కొత్తగా పింఛన్లు మంజూరు చేసుకునే వాళ్ళు చేసుకోవాలని డబుల్ బెడ్ రూమ్ లు అప్లై చేసుకునే వాళ్ళు నూతనంగా అప్లై చేసుకుంటే ఎవరైతే అర్హులు ఉంటారో వారికి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు..

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అసోసియేషన్ సభ్యులు వారి కాలనీలో ప్రధానంగా ఎదుర్కొంటున్న వీధిలైట్లు, రోడ్ల సమస్యలు డ్రైనేజ్ సమస్యను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా అధికారులకు వెంటనే పరిష్కరించే విధంగా సూచనలు చేశారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి.. వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్ అధికారులు.. డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్.. ప్రధాన కార్యదర్శి నరేష్, మాజీ ప్రెసిడెంట్ రాజయ్య,రఘునాథ్ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్కి సీక్వెల్‌లో ఆలియా భట్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన సైన్స్ ఫిక్షన్ వండర్ 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే.



పురాణాల నేపథ్యంతో తెరకెక్కిన ఈ విజువల్ వండర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాల నటన ఈ సినిమాను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రస్తుతం ఈ భారీ బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'కల్కి-2' కూడా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే 'కల్కి' ఫ్రాంచైజీ నుంచి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గతంలో మొదటి భాగంలో నటించిన దీపికా పదుకొనె కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆలియా భట్ దీపికా పోషించిన 'సుమతి' పాత్రను చేయడం లేదని తెలుస్తుంది. మరింత షాకింగ్ విషయమేమిటంటే.. ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్‌ను కూడా సైలెంట్‌గా పూర్తి చేసిందని టాక్. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన ఆలియా.. ఇప్పుడు ఈ క్రేజీ సైన్స్ ఫిక్షన్ సీక్వెల్‌లో భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ అలియా ఎంట్రీపై త్వరలోనే వైజయంతీ మూవీస్ టీమ్ నుండి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# సూర్యతో నెల్సన్ మూవీకి ప్లాన్

నటుడు సూర్య 50వ చిత్రానికి 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తారా? అనేది కోలీవుడ్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం నెల్సన్, రజనీకాంత్‌తో 'జైలర్ 2' పనుల్లో బిజీగా ఉన్నారు. అయితే 'సూర్య 50' కోసం వీరిద్దరూ కలిసి పని చేయనున్నట్లు సమాచారం. ఈ మైలురాయి చిత్రాన్ని ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీయాలని ప్లాన్. ఈ ప్రాజెక్ట్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించే అవకాశం ఉందని, దీనికి అనిరుధ్ సంగీతం అందిస్తారని టాక్. నెల్సన్ కామెడీ స్టైల్‌కి, సూర్య ఎనర్జీ తోడైతే థియేటర్లలో నవ్వులే నవ్వులని ఫ్యాన్స్ అంచనా. నెల్సన్ ప్రస్తుతం 'జైలర్ 2' ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ఉన్నారు. దీంతో 'సూర్య 50' సెట్స్ పైకి వెళ్లేందుకు ఇంకా టైమ్ పడుతుంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. నెల్సన్-సూర్య కాంబో కుదిరితే తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొంటాయి.



# విశ్వంభర విడుదల తేదీపై సందిగ్ధత



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న భారీ సోషియో-ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'విశ్వంభర' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో కొనసాగుతున్న అనిశ్చితి మెగా ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే అంశంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్‌ను మరోసారి ఫాంటసీ ప్రపంచంలో చూడబోతున్నామని అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అయితే షూటింగ్ పూర్తయినప్పటికీ విడుదల తేదీపై ఇంకా స్పష్టత లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మొదట ఈ చిత్రాన్ని జూలైలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఆగస్టు రిలీజ్‌పై కూడా వార్తలు వినిపించాయి. కానీ చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడంతో ఆ వార్తలన్నీ కేవలం ఊహాగానాలు గానే మిగిలిపోయాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'విశ్వంభర'ను ఈ ఏడాది దసరా కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు తెలుస్తోంది.





# వారణాసి బిజీలో మహేశ్‌బాబు

## సందీప్ వంగాతో మూవీపై అప్పుడే క్లారిటీ

సూపర్ స్టార్ మహేశ్ బాబు, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో సినిమా రాబోతోందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై ఈ క్రేజీ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. మహేశ్ బాబు ప్రస్తుతం రాజమౌళితో చేస్తున్న 'వారణాసి', సందీప్ వంగా కమిట్ అయిన 'స్పిరిట్', 'యానిమల్ పార్క్' ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ఈ కాంబో సెట్ అయ్యే అవకాశం ఉందని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. నిజానికి వీరిద్దరి కలయికలో సినిమా రావడం ఇదే మొదటి ఆలోచన కాదు. గతంలో ఏషియన్ సినిమాస్ నిర్మాణంలోనే మహేశ్, సందీప్ వంగా కలిసి 'డెవిల్' అనే సినిమా చేయాల్సి ఉంది. ఆ సమయంలో ఇద్దరికీ ఈ నిర్మాణ సంస్థ అడ్వాన్స్‌లు కూడా ఇచ్చినట్లు సమాచారం. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. అప్పటి నుంచి ఈ ఇద్దరి కాంబినేషన్ కోసం టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మహేశ్ 'వారణాసి' చిత్రం ముగిసిన తర్వాతే ఈ ప్రాజెక్ట్‌పై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరి నిజంగానే ఈ కాంబో సెట్ అవుతుందో లేదో చూడాలి.

# 19న రానున్న మా ఇంటి బంగారం




మా ఇంటి బంగారం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఆమె ప్రధాన పాత్రధారిగా నటించిన ఈ సినిమాని నందినీ రెడ్డి తెరకెక్కించిన సంగతి తెలిసిందే. రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు నిర్మించారు. దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 19న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించారు. దర్శకులు దేవా కట్టా, డీకే, రాహుల్ రవీంద్రన్, నిర్మాతలు డి.సురేశ్‌బాబు, వై రవిశంకర్, స్వప్న దత్ అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నటి సమంత మాట్లాడుతూ.. 'ఈ సినిమాతో కచ్చితంగా ఒకొక్కర్ని ప్రేమతో కొడతా. దీన్ని మేమంతా చాలా ప్రేమతో చేశాం. ఇప్పటి వరకు నటిగా నా కెరీర్ చాలా సాఫీగా సాగిపోయింది. కానీ, నటిగా, నిర్మాతగా ఉండటంలో ఉన్న కష్టమేంటన్నది నాలుగైదు రోజులుగా అర్థమవుతోంది. సమష్టి కృషి వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. ఈ సినిమాలో నేను చాలా సహజంగా నటించానంటే దానికి ప్రధాన కారణం దీంట్లో ఉన్న సంభాషణలే. ఇందులో నేను చీరలో ఫైట్లు చేశాను. చాలా కష్టంగా అనిపించింది. దీంట్లో యాక్షన్ సన్నివేశాలన్నీ అలరిస్తాయి. ఈ సినిమాలో ప్రతిఒక్కరూ అద్భుతంగా నటించారు' అన్నారు.

'నా జీవితంలో ఈ సినిమాకి పడినంత కష్టం ఏ చిత్రానికి పడలేదు. సమష్టి కృషితో దీన్ని ఆరు నెలల్లో పూర్తి చేయగలిగాం. సమంత, రాజ్ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని నమ్ముతున్నా. ఈ నెల 19న మీకు నచ్చిన సామ్‌ని పది రెట్లు గొప్పగా తెరపై చూస్తారు' అన్నారు దర్శకురాలు నందినీ రెడ్డి. ఈ కార్యక్రమంలో చిన్మయి, దిగంత్, ఆనంద్, హిమాంక్, శ్రీలక్ష్మి, గవిరెడ్డి, పానీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

